- రైతుల ఆందోళనపై మళ్లీ టియ్యర్ గ్యాస్
- జనవరి నుంచి పెరగనున్న కార్ల ధరలు
- లంచం ఇచ్చామన్న 66% వ్యాపార సంస్థలు
- డ్రైఫ్రూట్స్ తింటే 17 రకాల క్యాన్సర్లు దూరం
- నిందితుడి కోసం 2500 కిలోమీటర్ల చేజ్

-లోపలి పేజీలో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 9.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 164 ‖ వెల (Price) రూ.6.50


కాలభైరవాష్టమి

సోమవారం, సూర్యోదయం: 6-35, సూర్యాస్తమయం: 5-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి ఉదయం 8-09 వరకు, తదుపరి నవమి మర్నాడు ఉదయం 6-01 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర పగలు 2-56 వరకు. వర్జ్యం: రాత్రి 11-58 నుంచి రాత్రి 1-29 వరకు. రాహుకాలం: ఉదయం 7-59 నుంచి ఉదయం 9-22 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-30 నుంచి పగలు 1-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-43 నుంచి పగలు 3-28 వరకు. అమృతకాలం: ఉదయం 7-18 నుంచి ఉదయం 8-49 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తెలంగాణ తల్లి మార్పు మూర్ఖత్వం

## సీఎం తలతిక్క ఆలోచనలతో తెలంగాణ అస్థిత్వానికి గాయం: కేసీఆర్

- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తనని విర్రవీగుతున్న సీఎం.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఎట్లా ప్రారంభించిన్రు?
- అది కేసీఆర్ ఆనవాలేనని ఈ ముఖ్యమంత్రికి తెల్వదా?
- శాసనసభలో ప్రజల పక్షాన ఈ ప్రభుత్వాన్ని నిలదీయండి
- కాంగ్రెస్ నిరంకుశ విధానాలను ఎక్కడికక్కడ తిప్పికొట్టండి
- స్థిరంగా, ధైర్యంగా పోరాడుతున్న శ్రేణులకు అభినందనలు
- ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలబడుతుంది
- గురుకులాలను దిగజార్చిండ్రు: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- అసెంబ్లీ వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం

*"బీఆర్ఎస్ హయాంలో పదేండ్ల కాలంలో ఉద్యోగుల వేతనాలను 73 శాతం పెంచినం. తమకు ఓటేస్తే అందలమెక్కిస్తమని ఊదరగొట్టిన కాంగ్రెస్ అధికారంలో రాగానే వారికి మొండిచేయి చూపింది. ఎనకటికి ఇటువంటి ముఖ్యమంత్రే ఏమీ తెల్వని అమాయకుడ్ని తీర్థం పోదామని తీస్కపోయిండంట. తీస్కపోయి నాయినేమో గుళ్లో పండుకుండంట. ఆశపడి ఎమ్మటిపోయినోణ్ని సలిలో పండబెట్టిండంట. ఉద్యోగుల పరిస్థితి కూడా ఇలానే తయారైంది. తెలంగాణను కలుపుకోవాలనే కుట్రలో భాగంగా తెలుగుతల్లి గురించి ప్రచారం చేసిన ఆంధ్రా నాయకత్వం వారి ప్రాంతంలోని 13 జిల్లాల్లో ఎక్కడా ఒక్క తెలుగు తల్లిని కూడా ఏర్పాటు చేసుకోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటికి కేవలం హైదరాబాద్‌లో ఒకటి, మహబూబ్‌నగర్‌లో ఒకటి.. కేవలం రెండే తెలుగు తల్లి విగ్రహాలుండేవి. ఆ తర్వాత నేను నిలదీస్తే తిరుపతిలో తెలుగుతల్లి పేరుతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నరు."*

-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అస్తిత్వం, ప్రజల ఆకాంక్షల గురించి ఏమాత్రం సోయిలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రాజకీయ స్వార్థంతో, కేసీఆర్ మీద కక్షతో పిచ్చిపనులకు పూనుకొంటున్నారని, తెలంగాణ తల్లి మార్పు శోచనీయమని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణ తల్లి భావన కేసీఆర్‌ది కాదు. యావత్ తెలంగాణ సమాజానిది. 70 ఏండ్ల కిందనే, దాశరథి, రావెళ్ల వెంకటరామారావు వంటి తెలంగాణ కవులు, తెలంగాణ తల్లి గురించి కీర్తించారు. ఈ సంగతి ఈ ప్రభుత్వానికి, దాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రికి తెల్వదు. కేసీఆర్ పెట్టిండని కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని మూర్ఖత్వంతో వ్యవహరిస్తున్నారు' అని మండిపడ్డారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆదివారం ఎర్రవల్లిలోని నివాసంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఉభయ సభల్లో పార్టీ సభ్యులు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. తెలంగాణ తల్లి › 2వ పేజీలో





### ముగిసిన అసద్ శకం

# సిరియా రెబల్స్ వశం

- తిరుగుబాటుదారుల చేతుల్లోకి రాజధాని
- దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు అసద్
- ఆయన విమానాన్ని కూల్చేసినట్టు కథనాలు
- పౌరుల సంబరాలు.. అధ్యక్ష భవనం లూటీ
- నిరంకుశ పాలన ముగిసిందన్న రెబల్స్

**డమాస్కస్‌లో ఐదున్నర దశాబ్దాల కుటుంబ పాలనకు తెర**

*పశ్చిమాసియా దేశమైన సిరియాలో అసద్ శకం ముగిసింది. దేశం తిరుగుబాటుదారుల చేతుల్లోకి వెళ్లింది. ఆదివారం రాజధాని డమాస్కస్‌ను రెబల్స్ ఆక్రమించుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి పారిపోయారు. ఆయన ఆచూకీ తెలియడం లేదు. అయితే ఆయన విమానాన్ని రెబల్స్ కూల్చివేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. దాదాపు 50 ఏండ్లుగా ఉక్కు పిడికిలితో దేశాన్ని పాలిస్తున్న అసద్ కుటుంబ పాలన ముగియడంతో దేశంలో ప్రజలు సంబరాలు చేసుకున్నారు. కొందరు అధ్యక్ష భవనంలోకి చొరబడి.. విలువైన వస్తువులను ఎత్తుకెళ్లిపోయారు. దేశంలో నవశకం ప్రారంభమైందని తిరుగుబాటుదారులు ప్రకటించారు.*

› 7



# హైడ్రా.. హై డర్!

పలుకుబడికి నోటీసులు.. పేదోడికి కూల్చివేతలు

నగరజీవుల్లో భయోత్పాతం సృష్టించిన ప్రభుత్వం

బస్తీ నుంచి మూసీ దాకా బుల్డోజర్ గాండ్రింపు › 13




## ఫోర్త్‌సిటీకి భూములియ్యం!

› 5

రాచలూరులో రైతుల సమావేశం

వంటావార్పు, సహపంక్తి భోజనాలు






## 14,15 తేదీల్లో మరో అల్పపీడనం

**16,17 తేదీల్లో రాష్ట్రంలో వర్షాలు**

› 5


LIC

పురోగామిక నారీ శక్తి, వికసిత భారతదేశం

# బీమా సఖి పథకం

## శ్రీ నరేంద్ర మోదీ, గౌరవ ప్రధానమంత్రి గారి

చేతుల మీదుగా శుభారంభం

9 డిసెంబరు 2024, మధ్యాహ్నం 2 గంటల నుంచి, సెక్టార్ 13/17, హెచ్ఎస్‌విపి గ్రౌండ్, పానిపత్, హరియాణా

## 3 సంవత్సరాల్లో 2 లక్షల

మంది మహిళలకు ఈ పథకం క్రింద స్వావలంబన కల్పించాలన్నది లక్ష్యం



- మూడు సంవత్సరాలకు స్టయిఫండరీ స్కీమ్.
- అతితక్కువ విద్యార్హతలు: 10వ తరగతి ఉత్తీర్ణం.
- అతితక్కువ ప్రవేశ వయస్సు: దరఖాస్తు చేసే సమయంలో 18 సంవత్సరాలు.
- స్టయిఫండరీ వ్యవధి తరువాత నియమానుసారం ఏజెన్సీ కొనసాగుతుంది, నియమం ప్రకారం కమిషన్‌తో.
- షరతులకు లోబడి ఎల్ఐసి తన ఏజెంట్స్ యొక్క కెరియర్ అవసరాలను కూడా తీర్చుతుంది.
- నిర్దిష్ట ప్రామాణికతను సాధించడంపై ఆధారపడి ఉండే స్టయిఫండరీ పథకం.

బీమా సఖి పథకం తో అనుసంధానమై ఉండేందుకు మరియు సమాచారం కోసం దగ్గరలో ఉన్న LIC శాఖను సంప్రదించండి లేదా www.licindia.in సందర్శించండి

LIC India Forever | IRDAI Regn No.: 512